క్లుప్తంగా

60వ సారి రక్తదానం



రక్తదానం చేస్తున్న వెంకటేశ్

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీకి చెందిన వైకే ఫౌండేషన్ సభ్యుడు శనివారం 60వ సారి రక్తదానం చేశారు. గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మందరి రాజయ్య అనే పేషెంట్‌కు అత్యవసరంగా ఎ ప్లస్ రక్తం అవసరం కావడంతో వైకే ఫౌండేషన్ అధ్యక్షుడు కండెం సురేశ్‌కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన సురేశ్ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడైన వెంకటేశ్‌కు విషయం తెలపడంతో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రక్త దానం చేశారు. 60సార్లు రక్తదానం చేసిన వెంకటేశ్‌ను వైకే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, సంస్థ సభ్యులు అభినందించారు.

సివిల్ సప్లయ్ గిడ్డంగి సందర్శన

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని బస్టాండ్ వద్దగల పౌరసరఫరాల శాఖ గోదాంను శనివారం సివిల్ సప్లయ్ జీఎం భాస్కర్, ఏజీఎం అలివేలు మంగ సందర్శించారు. గిడ్డంగిని వ్యవసాయ మార్కెట్‌యార్డులోని గిడ్డంగులకు మార్చాలని జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి ప్రతిపాదించారు. గిడ్డంగిని మార్చాల్సిన అవసరముందా.. లేదా అని నిర్ధారించేందుకు పరిశీలనకు వచ్చారని అధికారులు తెలిపారు. అయితే వ్యవసాయ మార్కెట్ గిడ్డంగులు అందుబాటులో ఉన్నా అక్కడి హమాలీలు, సివిల్ సప్లయ్‌లో ఏళ్లకాలంగా పనిచేస్తున్న హమాలీలను పని చేయనివ్వబోమని అడ్డు చెప్పడంతో ప్రత్యామ్నాయంగా రాఘవాపూర్, రంగాపూర్‌లోని ప్రైవేట్ గిడ్డంగులను పరిశీలిస్తున్నట్లు జిల్లా మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. అడిషనల్ కలెక్టర్ సమక్షంలో మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు.

మాజీ ఎంపీపీకి సన్మానం



శంకర్‌ను సన్మానిస్తున్న నాయకులు

మంథని: మంథని మాజీ ఎంపీపీ కొండ శంకర్‌ను కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీసీ సెల్ నాయకులు గోటికారి కిషన్, బజారు మల్లేశ్, మంథని శ్రీనివాస్, మంథని రాకేశ్ శనివారం సన్మానించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యాక్రమంలో ఎంపీపీగా శంకర్ అభివృద్ధి పనులు చేశారని కొనియాడారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, నాయకులు మంథని సది, పర్సవేన మోహన్, మంథని సురేశ్, రాజేశ్వర్‌రావు ఉన్నారు.

మొక్కల సంరక్షణ బాధ్యత విద్యార్థులదే



మొక్క నాటి నీళ్లు పోస్తున్న కమిషనర్

పెద్దపల్లిరూరల్: పాఠశాలలో నాటిన ప్రతీ మొక్కను ఒక్కో విద్యార్థి సంరక్షించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్ అన్నారు. పెద్దపల్లిలోని జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో శనివారం కౌన్సిలర్ స్వామి హెచ్‌ఎం అరుణతో కలిసి ఆయన మొక్కలు నాటారు. మెప్మా ఆర్పీల ద్వారా ఇంటింటికీ పండ్లు, పూల మొక్కలను అందిస్తామని తెలిపారు. ఏఈ సతీశ్, వార్డు ఆఫీసర్ రాజు, ఆర్పీ మల్లీశ్వరి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో కష్టపడ్డ వారికి సముచిత స్థానం



చైర్మన్‌ను సన్మానిస్తున్న నాయకులు

ధర్మారం: కాంగ్రెస్ పటిష్టత కోసం పనిచేసిన వారికి పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని కాంగ్రెస్ బ్లాక్ 2 అధ్యక్షుడు కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి అన్నారు. ధర్మారం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ పరిచయ సమావేశం శనివారం పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పాలకవర్గ చైర్మన్ లావుడ్య రూప్లానాయక్, వైస్‌చైర్మన్ అరిగె లింగయ్యతో పాటు డైరెక్టర్లను పార్టీ నాయకులు సన్మానించారు. యువజన పార్టీ మండల అధ్యక్షుడు సోగాల తిరుపతి, నాయకులు కాడే సూర్యనారాయణ, పాలకుర్తి రాజేశంగౌడ్, దేవి జనార్ధన్, చింతల ప్రదీప్‌రెడ్డి, కొత్త నర్సింహులు, ఎండీ బాబా, దేవి లావణ్య పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష



మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష, పక్కన అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిని జిల్లా కేంద్రం హోదాకు తగ్గట్టు అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీతో కలిసి పెద్దపల్లి, సుల్తానాబాద్ పట్టణాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, సుందరీకరణ, వసతుల కల్పనకు చేపట్టాల్సిన పనులపై దృష్టి సారించాలన్నారు. స్థానిక ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకుని పనులను గుర్తించాలని కమిషనర్లకు సూచించారు. టీయూఎఫ్ఐడీసీ ద్వారా పెద్దపల్లి పట్టణాభివృద్ధికి రూ.30కోట్లు మంజూరయ్యాయని, వాటితో చేపట్టే పనుల వివరాలు, పూర్వ స్థితిగతులపై కలెక్టర్ ఆరా తీశారు. రూ.4.2కోట్లతో చేపట్టే ప్రధాన కూడళ్ల సుందరీకరణ, మార్కెట్, వైకుంఠధామం, కమర్షియల్ బ్లాకు నిర్మాణ పనులకు సంబంధించి ప్రణాళికలు తయారు చేయాలని సూచించాన్నారు. పెద్దపల్లిలో సీసీరోడ్లు, డ్రైనేజీ, బీటీరోడ్ల పనులకు సంబంధించి టెండర్లను ఈనెల 10 కల్లా పూర్తి చేయాలని ఆదేశించారు. గతేడాది నిర్మించిన అక్రమ ఇళ్ల నిర్మాణాల జాబితాను సిద్ధం చేయాలన్నారు. పన్నుల వసూళ్లపై శ్రద్ధ చూపాలన్నారు. సుల్తానాబాద్‌లో పెండింగ్ పనులను ఈనెల 20లోగా ప్రారంభించాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు వెంకటేశ్, వేణుమాధవ్, టీపీవో, ఆర్ఐ పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు



తనిఖీ చేస్తున్న ఏసీపీ రమేశ్

గోదావరిఖని: చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినచ ర్యలు తీసుకుంటామని గోదావరిఖని ఏసీపీ ఎం.రమేశ్ హెచ్చరించారు. స్థానిక ఇందిరానగర్‌లో శనివారం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రజల రక్షణ, పోలీస్ బాధ్యత అని, కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కాలనీలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. స్వీయ రక్షణకు సీసీ కెమెరాలు అమర్చుకోవాలన్నారు. గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, రవీందర్, టూటౌన్ సీఐ లింగమూర్తి, ఎస్సైలు సమ్మయ్య, శ్రీనివాస్, సుగుణాకర్, సనత్‌రెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.

భూగర్భ జలవనరుల పరీక్షలు కీలకం



మాట్లాడుతున్న జీఎం చింతల శ్రీనివాస్

గోదావరిఖని: పర్యావరణ పరిరక్షణ, జలవనరులను కాపాడేందుకు భూగర్భ జలవనరుల పరీక్షలు కీలకమని ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఇల్లందుక్లబ్‌లో శనివారం రాష్ట్ర ప్రభుత్వ భూగర్భ జలశాఖ నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్ శిక్షణ కార్యక్రమానికి ఎన్‌హెచ్‌పీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మహేశ్‌కుమార్, టెక్నికల్ ఎక్స్‌పర్ట్ నాగేశ్వర్‌రావుతో కలిసి ఆయన సమావేశంలో ప్రసంగించారు. భూగర్భ జలవనరులు అంతరించిపోకుండా బోర్‌వెల్స్ విశ్లేషణ, పరీక్ష దాని పూర్తి డేటా ఇంటర్‌ప్రెటేషన్‌పై పంపింగ్ పరీక్షలు, భూగర్భ నీటి సాంద్రత, అక్విఫెర్ పారామీటర్ నిర్ధారణ నిర్వహించడం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మహేశ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర భూగర్భ జల విభాగం ద్వారా నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్ కింద అక్విఫర్ పనితీరు గురించి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుతం అంతర్గాం మండలం మొగల్‌పహాడ్ గ్రామంలో భూగర్భ జలవనరుల పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అధికారులు సుబ్బారావు, ఉమాదేవి, వేణు, ఆంజనేయప్రసాద్, పైడి రాజు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ ఆశయాలను కొనసాగించాలి





గోదావరిఖని: నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని: బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను కొనసాగించాలని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ పిలుపునిచ్చారు. స్థానిక వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సమీపంలోని జగ్జీవన్‌రావు విగ్రహానికి శనివారం పూలమాల వేసి నివాళి అర్పించారు. స్థానిక వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సమీపంలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పూలమాల వేసి నివాళి అర్పించారు.

కమాన్‌పూర్: మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం మాజీ ఉప ప్రధానమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు వైనాల రాజు, పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని మార్చే కుట్ర

గోదావరిఖనిటౌన్: బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోందని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. బాబుజగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సమీపంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఆయన నివాళి అర్పించారు. ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మేయర్ బంగి అనిల్‌కుమార్, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు కొంకటి లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, గోదావరిఖని ఏసీపీ రమేశ్, వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, కార్పొరేటర్లు మహంకాళిస్వామి, బొంతల రాజేశ్, కన్నూరి సతీశ్, కల్వల శిరీష సంజీవ్, ఆల్‌ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు పాల్గొన్నారు.

రామగిరి: సెంటనరీకాలనీ శ్రీపాదభవన్ కార్యాలయంలో శనివారం కాంగ్రెస్ నాయకులు నివాళి అర్పించారు. జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, పట్టణ అధ్యక్షుడు కాటం సత్యం, మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

చికిత్స పొందుతూ ఒకరు మృతి

సుల్తానాబాద్‌రూరల్: పట్టణంలోని శాస్త్రినగర్ వద్ద గల రాజీవ్ రహదారిపై గత నెల 26న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న అకనపల్లి శ్రీనివాస్(48)అనే వ్యక్తి శనివారం మృతి చెందాడు. ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం జూన్ 26న తన స్నేహితుడు రమేశ్‌తో కలిసి బైక్‌పై పట్టణంలోని శాస్త్రినగర్ వద్ద గల రాజీవ్ రహదారిని క్రాస్ చేస్తుండగా కరీంనగర్ నుంచి పెద్దపల్లి వైపునకు వెళ్తున్న కారు ఢీకొనడంతో వాహనదారులు గాయపడగా కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం శ్రీనివాస్‌ను హైదారాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య రుచిత, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఫెన్సింగ్ వైర్ చోరీ చేసిన వ్యక్తిపై కేసు

ముత్తారం: ఖమ్మంపల్లి పంచాయతీ కార్యాలయంలోని ఫెన్సింగ్ వైర్‌ను గ్రామానికి చెందిన ఓదెలు చోరీ చేశాడని ఎస్సై మధుసూదన్‌రావు తెలిపారు. కార్యదర్శి శ్యామ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతనిపై కేసు నమోదు చేశామన్నారు. శనివారం ఫెన్సింగ్ వైర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కాగా అంతకుముందు ఈ విషయాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదంటూ మాజీ సర్పంచి సముద్రాల రమేశ్ కలెక్టరేట్‌లో, రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు.

పేకాటరాయుళ్ల పట్టివేత

మంథని: మండలంలోని గుంజపడుగు శివారులో శుక్రవారం రాత్రి పేకాడుతున్న ఆరుగురిని పట్టుకున్నట్లు ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.68 వేలు, 6 సెల్‌ఫోన్లు, రెండు బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. నిందితులు గుంజపడుగు, పోతారం, రామగిరి మండలంలోని పెద్దంపేట, మంచిర్యాల జిల్లా బాలాజీనగర్‌కు చెందిన వ్యక్తులని తెలిపారు.

ఎల్లో కార్డు, రెడ్ కార్డు ఉత్తర్వులు రద్దు చేయాలి

గోదావరిఖని: సింగరేణి యాజమాన్యం కార్మికులపై ఆధిపత్యాన్ని చెలాయించేందుకు మరో కుట్రకు తెరలేపిందని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కె.విశ్వనాథ్ ఆరోపించారు. సర్క్యులర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని, దీనిపై గుర్తింపు యూనియన్ సమాధానం చెప్పాలన్నారు.

టీపీసీసీ అధ్యక్ష పదవి బీసీలకే ఇవ్వాలి

సుల్తానాబాద్: టీపీసీసీ అధ్యక్ష పదవిని బీసీలకే ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల రవీందర్‌గౌడ్ కోరారు. మండల కేంద్రంలో శనివారం సమావేశం నిర్వహించారు.

డిమాండ్స్ డే జయప్రదం చేయాలి

ధర్మారం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జూలై 10న తలపెట్టిన డిమాండ్స్ డే జయప్రదం చేయాలని మండల కేంద్రంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరించారు.

జంతు సంక్రమిత వ్యాధులపై అవగాహన

సుల్తానాబాద్: జంతువుల ద్వారా వ్యాప్తిచెందే వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వెటర్నరీ వైద్య సహాయకులు మహమ్మద్ నవాబ్ జానీ సూచించారు. పట్టణంలో శనివారం 'వరల్డ్ జోనోసిస్ డే' సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం జానీకి జ్ఞాపిక అందజేసి సన్మానించారు.

హాస్టల్‌లో పరిశుభ్రత పాటించాలి

సుల్తానాబాద్: హాస్టల్‌లో పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి కోరారు. పట్టణంలోని మార్కండేయ కాలనీలో ఉన్న ఎస్సీ, బీసీ హాస్టల్‌ను శనివారం ఆమె తనిఖీ చేశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. మిగిలిన ఆహారాన్ని బయట పడేయకుండా, మున్సిపల్ వాహనంలో వేయాలని సిబ్బందికి సూచించారు. కమిషనర్ వేణుమాధవ్, కౌన్సిలర్ చింతల సునీత ఉన్నారు.

అంగన్‌వాడీలకు న్యాయం చేయండి

పెద్దపల్లిరూరల్: అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు, ఆయాగా సేవలందిస్తున్న 65 ఏళ్లు దాటిన వారికి న్యాయం చేయాలని పెద్దపల్లి బస్టాండ్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి సీఐటీయూ యూనియన్ జిల్లా కార్యదర్శి జ్యోతి ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. నాయకులు శాంతబాయి, రామలక్ష్మి, సుభాషిణి, నిర్మల, లక్ష్మి, షరీఫా, బాణమ్మ, శాంతమ్మ పాల్గొన్నారు.

పార్టీల స్వార్థానికి నిరుద్యోగులు బలికావద్దు

సుల్తానాబాద్: పార్టీల స్వార్థానికి నిరుద్యోగులు బలికావద్దని కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అక్బర్ అలీ కోరారు. మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

సమస్యలు పరిష్కరించాలి

రామగుండం: కార్పొరేషన్ 20వ డివిజన్‌లో నెలకొన్న సమస్యలు సత్వరమే పరిష్కరించాలని శనివారం స్థానిక కార్పొరేటర్ సతీశ్‌కుమార్ కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం అందజేశారు.

బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించాలి



వినతిపత్రం ఇస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

రామగిరి: కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాక్‌ల వేలం ఆపాలని, సింగరేణి సంస్థకే నేరుగా బ్లాక్‌లను కేటాయించాలని టీబీజీకేఎస్ ఆర్జీ–3 డివిజన్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి సాంబయ్య డిమాండ్ చేశారు. ఆర్జీ–3 డివిజన్‌లోని జీఎం కార్యాలయం ఎదుట శనివారం ధర్నా చేశారు. అనంతరం ఆర్జీ–3 జీఎం ఎస్.సుధాకర్ రావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు సంపత్ రెడ్డి, ఇసంపల్లి రమేశ్, గండి శ్రీనివాస్, వీరగోని సంతోష్‌గౌడ్, అల్లం తిరుపతి పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలి

గోదావరిఖని: ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్, సింగరేణి భూనిర్వాసిత, ప్రభావిత ప్రాంతమైన ఐదో డివిజన్‌లో అభివృద్ధి కోసం డీఎంఎఫ్‌టీ నిధులు కేటాయించాలని కాంగ్రెస్ నాయకులు రహీం కోరారు. ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్‌ను శనివారం క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. నిరుద్యోగ యువతకు ఆ సంస్థల్లో ఉపాధి కల్పించాలన్నారు. మల్కాపూర్, శ్రీనగర్‌కాలనీ ప్రధాన రహదారి, రాజీవ్ రహదారి నుంచి ఓసీపీ–4 వరకు ఉన్న ఇరుకైన రోడ్డులో వాహనాల రాకపోకలతో రోడ్డు చెడిపోయి విపరీతమైన దుమ్ము లేస్తోందన్నారు. ఈ రోడ్డును టీవీఎస్ షోరూం నుంచి ఓసీపీ–4 రోడ్డు వరకు 40ఫీట్ల రోడ్డుగా విస్తరించి రోడ్డుకి ఇరువైపులా ఎల్‌ఈడీ లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు.

ఓదెల విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ ఎన్నిక

ఓదెల: ఓదెల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా నూతి సత్యనారాయణ ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు నాగవెల్లి ఈశ్వర్, శ్రీమన్నారాయణ శుక్రవారం పేర్కొన్నారు. ఉపాధ్యక్షుడిగా నాగులమల్యాల రమేశ్, సలహాదారులుగా పోలోజు రమేశ్, బ్రహ్మండ్లపల్లె భీమయ్య ఎన్నికై నట్లు వారు తెలిపారు.

మెరిట్ స్కాలర్‌షిప్ చెక్కులు అందజేత

గోదావరిఖని: మెరిట్ స్కాలర్‌షిప్ చెక్కులను ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ శనివారం జీఎం కార్యాలయంలోని తన చాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. జీడీకే–5 ఓసీపీలో చైన్‌మెన్‌గా పనిచేస్తున్న కటకం ప్రభాకర్ కూతురు కటకం మాధురి పాట్నా ఎన్ఐటీలో చదువుతోంది. ఆమెకు రూ.10వేల విలువ గల చెక్కు అందించారు. జీఎం ఆఫీస్ డిప్యూటీ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న బత్తిని నరేందర్ కుమారుడు బత్తిని నిఖిల్ ఐఐటీ ఖరగ్‌పూర్‌లో చదువుతున్నాడు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద రూ.5వేల చెక్కు అందజేశారు. అధికారులు రామ్మోహన్, లక్ష్మీనారాయణ, ప్రభాకర్, అంజయ్య పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థులకు షూస్ అందజేత

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేట ప్రాథమిక పాఠశాలలో శనివారం గోదావరిఖనికి చెందిన భరోసా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు నసీమ 25 మంది నిరుపేద విద్యార్థులకు ఉచితంగా షూస్ అందజేశారు. తమ్మనవేణి సతీశ్, మహేశ్, మధుకర్‌రెడ్డి, ప్రణయ్, శ్రీనివాస్ ఉన్నారు.

అందరూ విధిగా మొక్కలు నాటాలి



మొక్కకు నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

రామగుండం: మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణకు పాటుపడే అవకాశం ఉంటుందని, కాలుష్య నియంత్రణకు మొక్కల పెంపకం ఒక్కటే మార్గమని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ఈ మేరకు శనివారం వన మహోత్సవం వేడుకల్లో భాగంగా అంతర్గాం మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి విధిగా తమ శుభకార్యాలకు గుర్తుగా మొక్క నాటడం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంతర్గాం తహసీల్దార్ పనకంటి రామ్మోహన్‌రావు, ఎంపీడీవో ఎం.ఎ.అలీం, ఎంపీవో అబ్దుల్ వాజిద్, కాంగ్రెస్ ప్రతినిధులు పెంద్రు హన్మాన్‌రెడ్డి, ఉరిమెట్ల రాజలింగం, పెండ్యాల మహేశ్, సింగం కిరణ్‌కుమార్‌గౌడ్, ఫారెస్టు అధికారి రహ్మతుల్లా, మాజీ ఎంపీపీ దుర్గం విజయ, ఐకేపీ ఏపీఎం సంది నర్సమ్మ పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటులో భాగస్వాములవ్వాలి



తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

పాలకుర్తి: నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని, గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని పెద్దపల్లి సీఐ.కృష్ణ కోరారు. బసంత్‌నగర్ పోలీసుల ఆధ్వర్యంలో జీడీనగర్‌లో శనివారం కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా బసంత్‌నగర్, ధర్మారం ఎస్సైలు స్వామి, లక్ష్మణ్‌ల ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఇంటింటా తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి పత్రాలు లేని 31 వాహనాలను సీజ్ చేశారు. అనంతరం గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ మాట్లాడారు. నేరాల నియంత్రణకు కమ్యూనిటీ కాంటాక్ట్ పోగ్రాం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. యువత గంజాయి, మద్యం, డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. సైబర్‌నేరాలతో జాగ్రత్తగా ఉండాలని, అపరిచిత వ్యక్తులు కనిపించినా ఎలాంటి శాంతిభద్రతల సమస్య తలెత్తినా డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు.

అభివృద్ధికి మారుపేరు మంత్రి శ్రీధర్‌బాబు



పాలకుర్తి: మాట్లాడుతున్న సూర సమ్మయ్య

పాలకుర్తి: అభివృద్ధి, సంక్షేమానికి మారుపేరుగా నిలుస్తున్న మంత్రి శ్రీధర్‌బాబుపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య అన్నారు. బసంత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శనివారం ఆయన మాట్లాడారు. ఓడేడు బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా ఏర్పాటు చేసిన గిడ్డర్లు గాలివానలకు కూలడాన్ని మంత్రి శ్రీధర్‌బాబుకు ఆపాదిస్తూ మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోపించారు. పూటకో పార్టీ మారుస్తూ, కులాల పేరుతో రాజకీయాలు చేసే పుట్ట మధుకర్‌కు శ్రీధర్‌బాబును విమర్శించే అర్హత లేదన్నారు. నాయకులు దుర్గం జగన్, బాలగోని కుమార్‌గౌడ్, మహ్మద్ ఇబ్రహీం, సంపంగి నర్సింహులు, భూతగడ్డల రమేశ్, అరుకాల సతీశ్, మేకల గోవర్ధన్, పూరేళ్ల చందు, మహేందర్, కుమార్, అంజినాయక్, భూమయ్య, సాగర్, శివ పాల్గొన్నారు.

అర్థరహిత ఆరోపణలను సహించం

కమాన్‌పూర్: మంత్రి శ్రీధర్‌బాబుపై మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధు అర్థరహిత ఆరోపణలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వైనాల రాజు అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు, నాయకులు మాల్యాల రాంచంద్రం గౌడ్, బాద్రపు శంకర్, చిగురు మొండయ్య, కూశన రవి, అప్సర్, తిరుపతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పుట్ట మధు వ్యాఖ్యలు సరికాదు

మంథని: ముత్తారం మండలం ఓడేడు వంతెనపై జెడ్పీ మాజీ చైర్మన్ పుట్ట మధు వ్యాఖ్యలు సరికాదని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఐలి ప్రసాద్ అన్నారు. ఓడేడు వంతెన కూలిపోవడానికి అప్పటి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆయన ఆరోపించారు. కమీషన్లకు కక్కుర్తి పడడంతోనే బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యత లోపించందన్నారు.

దేశ సమైక్యత కోసం ప్రాణత్యాగం చేసిన నేత ముఖర్జీ



పెద్దపల్లిరూరల్: మండలంలోని చీకురాయిలో..



మంథని: మొక్క నాటుతున్న నాయకులు

గోదావరిఖని: దేశసమైఖ్యత కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప నేత డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ అని జాతీయ ఎస్సీమోర్చా కార్యదర్శి ఎస్.కుమార్ పేర్కొన్నారు. శ్యామప్రసాద్ జయంతిని పురస్కరించుకుని శనివారం ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. పలు చోట్ల మొక్కలు నాటారు. నియోజకవర్గ ఇన్‌చార్జి సంధ్యారాణి పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో వనమహోత్సవం

పెద్దపల్లిరూరల్: శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా శనివారం బీజేపీ నాయకులు పట్టణ శివారులోని చందపల్లి, మండలంలోని చీకురాయి తదితర ప్రాంతాల్లో విరివిగా మొక్కలు నాటారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చిలారపు పర్వతాలు, పార్టీ పట్టణ అధ్యక్షుడు కావేటి రాజ్‌గోపాల్, మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్, నాయకులు ఉన్నారు.

గోదావరిఖనిటౌన్: శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా శనివారం బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. మల్లికార్జున్‌నగర్, సంజయ్‌గాంధీనగర్, జనగామ ఏరియాల్లో మొక్కలు నాటారు.

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్‌లో ఎన్టీపీసీ–రామగుండం మండల అధ్యక్షుడు మిట్టపల్లి సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతోత్సవాలు నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గాండ్ల ధర్మపురి, తోట కుమారస్వామి, నర్సింగ్, ఆంజనేయులు, మహేశ్, తిరుపతి, సత్యనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జూలపల్లి: జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు గ్రామాల్లో మొక్కలు నాటారు. మండల అధ్యక్షుడు కొప్పుల మహేశ్, నాయకులు పాల్గొన్నారు.

మంథని: ప్రధాని మోడీ పిలుపు మేరకు మంథని, గుంజపడుగు గ్రామంలో బీజేపీ నాయకులు మొక్కలు నాటారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమంలో మంథని మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, పట్టణ అధ్యక్షుడు సంతోష్ ఉన్నారు.

రామగిరి: సెంటనరీకాలనీలో బీజేపీ మండల అధ్యక్షుడు ముల్మూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.

సోమనపల్లి వాసికి డాక్టరేట్

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని సోమనపల్లికి చెందిన ఎనగందుల దామోదర్ సైంటిఫిక్ రీసెర్చ్‌లో డాక్టరేట్ పొందారు. ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్‌లోని అకాడమీ ఆఫ్ ఇన్నోవేటివ్ అండ్ సైంటిఫిక్ రీసెర్చ్ యూనివర్సిటీ ద్వారా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సీఎస్ఐఆర్), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (హైదరాబాద్) కెమికల్ సైన్స్‌లో డెవలప్‌మెంట్ ఆఫ్ అన్యూలేషన్ రియాక్షన్స్ టూవార్డ్స్ స్పిరోక్సిండాల్స్, బెంజోథియాజివో–పిరాల్స్, బెంజిల్–పిరాల్స్ విభాగాల్లో పీహెచ్‌డీ చేశారు. శుక్రవారం డాక్టరేట్ స్వీకరించారు.

ఎమ్మెల్యే అభినందనలు

గోదావరిఖని: డాక్టరేట్ సాధించిన అంతర్గాం మండలం సోమనపల్లికి చెందిన ఎనగందుల దామోదర్‌ను రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాగూర్ శనివారం అభినందించారు. క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సైన్స్ రంగంలో డాక్టరేట్ సాధించడంపై సంతోషం వ్యక్తం చేశారు.